రచన: పురాణం సుబ్రహ్మణ్యశర్మ



# ఇదమ్మపెళ్ళి

## పరోపకారం

ఇళ్ళలో వున్నవాళ్లంతా గుమ్మాలముందు నిలుచుండి పోయారు. కుర్రకారు వద్దంటున్నా వినకుండా నుంచుని వీధిని పడ్డారు. మునివేళ్ళమీద కొందరు చూస్తున్నారు. 'అట్లా చూస్తూ వూరుకోవటం మంచిదికాదని, ఎవరో అన్నారు. దాన్తో తీవ్రమైన సంచలనం బయలుదేరింది. ఎవరికివారు వ్యక్తిగతంగా 'నాకు చేతనయినది నేను చేయాలని' తమకుతాము బోధపరచుకున్నారు. మరుక్షణంలో ఎవరికివారే తాళ్ళూ, ఏతాముబుంగలూ పుచ్చుకు వీధిని పడ్డారు. కొంతసేపటికి పెద్ద గుంపు ఒకటి పోగైంది. దాన్తో పెద్దగోల, రణగొణధ్వని, ఒకరిమాట ఒకరికి వినిపించదు. కొందరు పరుగెత్తుతున్నారు, కొందరు 'అదిపట్రా యిదిపట్రా' అని ప్రపురమాయిస్తున్నారు. ఈ గుంపు బయలుదేరేసరికి- ఊళ్ళో ఒక్క మగపురుగన్నా మిగలదు. కొందరన్నారుగదా- 'యింత మంది విరుచుకు పోకపోతే ఏం పుట్టిమునిగింది. ఊళ్ళో కొంతమంది వుండరాదా?' అని. ఎవరికివారే 'మేమంటే మేమని ముందడుగు వేసారు. ఇళ్ళలోని ఆడవాళ్లు 'మీ కర్మం మీదిపోండర్రా' అన్నట్టు వూరుకున్నారు. కొందరు పేచీపెట్టారు "నసేమిరావల్ల కాదు మీరుకూడా ఎందుకు వెళ్ళి ఏంచేస్తారు? వుండిపోరాదా?' అని. మొగరాయుళ్ళు వినలేదు. చివరకు గుంపులో కలిసారు. 'ఇళ్ళకు రారాయిక మీపని పట్టకపోతామా!' అనుకున్నారు ఆడవాళ్లు.

గుంపు బయల్దేరింది ఊళ్ళోంచి. తెలియనివాళ్ల కొందరనుకున్నారుగదా' ఏ అమ్మవారిసంబరమో-తీర్థమో కాబోలు యీ ప్రజ యిలా నేలమీద విరుచుకుపడ్డది' అని. అడిగి చూచారు. అసలు వీళ్ళ ప్రశ్న వినిపించుకునే వాడెవరు అందులో. కొంచెం విలదీసి నడికారు మనిషి నొకడ్ని, 'ఏమిటీ అట్టహాసం?' అన్నారు.

'అదుగో అటువైపు చూడవయ్యా కనిపించటంలేదా?' అని వాడు ముందుకు సాగాడు. 'ఓహో! అదా-' అంటూ వీళ్లుకూడా గుంపులో కలిసిపొయ్యారు. ఇట్లా గుంపు పెరుగుతూ వచ్చింది. గుంపు పెరుగుతూన్న కొద్దీ ఉత్సాహం యింతకు రెండింతలవుతూ వచ్చింది. ఎవడికి వాడే పంచె విరిచిగట్టి ఉత్తరీయం నడుంచుట్టూ బిగించాడు. 'ఇంతమందిలేమా - మనం ఎందుకు సాధించలేం?' అని ప్రతివాడూ అనుకున్నాడు. ప్రతివాడి మనస్సులో ఒక పెద్ద తృప్తి ఆవేశించి వుంది. ప్రతివాడూ అనుకోసాగాడు. 'నేనొకడ్నీ ఏంచెయ్యగలను? ఇంతమంది కలియ బట్టిగదా

యీ మంచి పనిచెయ్య గలుగుతున్నాము. కష్టంలో ఉన్నప్పుడు ఆదుకుంటే - అదైనా మనంతట మనం చెయ్యటం లేదుగదా - పలుగురితోబాటూ నాకూ లభించింది యీ అవకాశం దీన్నెందుకు జారవిడవాలి?' అని, కొందరు వాళ్ళు చెప్తున్నారు గదా అని బయలుదేరిన వాళ్ళున్నారు. ఎప్పటికీ తెములని ఆలోచనల్తో కొందరు సగందూరంవచ్చి ఎందుకోవచ్చి ఎందుకో వెళ్ళినట్టు తిరిగి వూళ్ళోకి మళ్ళారు. కుట్టుకాదు మంచి ఉషారుమీదున్నారు. వాళ్ళెట్లో వాళ్ళకు తెలియటంలేదు. అట్లాంటి సజ్జంతా 'పరోపకారం' అనే విషామీదున్నారు. అసలింటిదగ్గర ఉండలేదేసరికి, కొందరు మంచి పట్టుదల చూపించారు. అట్లాంటి వాళ్ళకూడా మధ్య వారిలోకి వచ్చేసరికి నిద్రలోంచి మేలుకున్నట్టు ఒక్కసారిగా 'ఏమిటీ తద్దినాన్ని కొని తెచ్చుకున్నాము. పిచ్చికుక్క పిరెత్తినట్టు యిప్పటీ ముసుగు బిగించి యింట్లో పడివుండక' అని అనుకున్నారు. మొత్తానికి గుంపు మైలుదూరం సాగేసరికి-అనుకోని మనుష్యులు, పిరికివాళ్ళు కూడా ముందడుగువేసారు. ఎంతో బలవంతులూ ధైర్యశాలురు తమంతటతాము తప్పుకున్నారు. వికారంగావున్న అట్లాత్రోవ చీల్చుకుంటూ ప్రవాలాల కట్టంబడి ముందుకు పోయారు. "వీళ్ళ మొహాల పీక్కుపిల్ల ఏమున్నదండి. భగవంతుడే తప్పుకొని అట్లా జరిపిస్తూంటే" అని కొందరు మనస్సుల్లో మాత్రం అనుకున్నారు. పైకంటే - యీ కట్ట కారు వున్నారే వాళ్ళువింటే చిక్కు. వూరుకోరు. వాడావిడి బంతింగకుంటే అవతల అపలుపని చంకనాకిపోతుంది. "ఇళ్ళోవున్నప్పుడు ఒకరి మొహాం ఒకరు చూసుకోని వారుకూడా, తమకు తెలియకుండానే ఏహాయాంయాసని అనూంతాహా ల్ని లోలోపల. మంటలు వస్తూ వస్తూవుంటే కొండల్లో మాటలు కలిపాయి. ఒకడు మోసిన మోపుల్ని వాడు కొంతదూరం మోసాక పట్టం టూన్నా వినిపించుకోకుండా ప్రక్కవాడు తన బుజాని కెత్తుకున్నాడు. అసలు వాళ్ళ కాళ్ళక్రింద రేగిన దుమ్ముమబ్బు చుట్టుకుని అంతరిక్షాన్ని చేరి చూసేవాండ్లకు.' ఇది మేఘమా- పొగా? అని పించేటట్టుంది. వేలకద్దంపడి పురోగమిస్తూన్న గుంపు, పురోగమిస్తూవుండగానే తగులబడిపోయే వూరు తగులబడిపోతూవుంది.

మంటల్ని చూసిన కొద్దిజనంలో ఉద్రేకం ఎక్కువయ్యింది. గుంపు మంటల్ని సమీపిస్తూన్న కొద్దీ మంటలు మరింత పెద్దవయ్యాయి. మంటలు పెద్దవవుతూన్నకొద్దీ బీభత్సాలు దిశలు దద్దరిల్లే లాగా ద్రమ్మోగుతున్నాయి. గ్రామీణుల దుఃఖాలాపాలు విన కొద్దీ గుంపులో సంచలనం తీవ్రతరమైంది. కావడిబద్దలు, బుంగలు తీసుకుని పరుగులు పెట్టారు. అప్పటికే వూళ్ళో అర్థభాగం అగ్నిహోత్రుడి పరమైంది.

గుంపు జట్టుజట్టుగా విడిపోయి అగ్నిహోత్రుడిమీదకు దండు వెడలింది.

## 2

## 'క్రొత్తసాని'

గుంపు గనక సమయానికి రాకపోయినట్లయితే వూరంతా నశించిపోయివుండేది. వున్నాటికి నామరూపాలేకుండా. అసలు పైవూరివాళ్ళు మనకు సాయంచేస్తారని ఏళ్ళు అనుకుని వుండలేదు. ఒకరురావల్లకాదా! అహాదా వుడిలో వూరి వాళ్ళకు ఏమిచెయ్యాలో - ఎవరెవర్ని పిలవాలో ఆలోచించడానికి తీరుబాటేదీ! ఎవరికివారు తమ చూరెక్కి తడుపుకొంటున్నారేగాని, కాలిపోయే మంటల్ని ఆర్పడాని గూర్చి ఆలోచించి వ్యవహరించేవారులేరు. కొత్త ఉన్నవాళ్ళలో వాళ్ళకదుపు లోనే ఘుప్పుయిమ పెద్దపెద్ద మంటలు. ఆ మంటలు వ్యాపిస్తుంటే గాజుల యీ సౌభాగ్యాన్ని తగలబెడతయి. ఇంత వూరిమీద తగులబడుతూన్న యిళ్ళు మంటగలిసిపోతూన్న ఆస్తుల బాధ్యత ఏ వూరి పెద్దమూ పట్టలేదు కామోసు. తమ కండ్ల

ఎదట తమ తాత తాతలనాటి విహారాలు, భవిష్యభూత సమ్మోహనంలో పెద్దపెట్టున రోదిస్తూ, తమ బిడ్డల్ని తాము లెక్కపెట్టుకుని లేనివారిని గూర్చి వలవలా ఏడుస్తున్నారు. ఉయ్యాలలో ఆడుకుంటూన్న ముద్దు పాపాయి కాలి మసిబొగ్గయింది. గుంజల్ని కట్టివుంచిన లేగదూడలు, బర్రెలు, కోళ్ళు కూడ చెప్పనక్కరలేదు. ఉన్నవాళ్ళెవరో ఏయింటివాళ్ళెవరో లెక్కకు రావటంలేదు. చచ్చిపోయి సగం ముకున్నవాళ్ళు పుష్కలంగా ఏమూలో కనిపిస్తూ వచ్చారు. అప్పటికి వాళ్ళ కనిపించే టప్పుడు కలిగే సంతృప్తి యింతా అంతా కాదు. ఇంతలో చెల్లాచెదరయిన గుంపు జట్లుజట్లుగా వీరి సాయానికి వచ్చారు.

అసలు ఆతృతగా పరుగెత్తుకుంటూ వస్తూన్న వీళ్ళనిచూసి బాధితులు బండిపోటు దొంగలో మరాఠీ దండులో అని హడలిపోయి ప్రాణాలు అరచేత పట్టుకున్నారు. ఎందువల్లనంటే మరాఠీ దండ్లు ముందటి కొంపలంటించి ఆమీదట దోచుకుందుకు మీదపడతారు. బాధితుల ముఖాన కత్తి వేటుకి నెత్తురుబొట్టు లేదు. సరే - యింతవరకూ జరగలేదా - యిదిమాత్రం దోచుకుంటే దోచుకుంటారు. ఏంచేస్తాం' అనుకున్నారు. కొంత సేపటికి వాళ్ళకే తెలిసివచ్చింది గుంపులుగా వచ్చిన జనమంతా నిప్పుల్లోకి దూకటంవలన బాధితులకు ఒకరకం సంతృప్తి కలిగింది. ఈ పైవూరు జట్టువచ్చాక అగ్నిదేవుడు విజృంభించ



లేదు సరిగదా ఆస్తులుకూడా కొంతమట్టుకు దక్కినయ్. అరే పొరబాటుపడ్డాం వీళ్లు దొంగలూకాదు. మరాటీ వాళ్ళూకాదు, మనకు సాయం చెయ్యాలని వచ్చిన మన పొరుగు వూరివాళ్లురా!' అని వాళ్ళకే తెలిసివచ్చింది,

జట్టులోని కుఱ్ఱవాళ్లు నిప్పుల్లోకి దూకారు, తతిమ్మా జట్లు నీళ్లు తోడిపోశారు. నిప్పులో చిందులు త్రొక్కుచున్న వాళ్ళు త్రొక్కుతున్నట్లే వున్నారు. భుజాలు పులిసిపోయినా లెక్కచెయ్యకుండా నీళ్ళు మోస్తూనే వున్నారు. "ఛా! పరాయివాళ్ళు మంటల్లో దూకుతూంటే మన మా తీసుపోసేది" అనుకున్నారు ఇక్కడి వాళ్లు, పదఅంటే పదఅని వీళ్లుకూడా తలపడ్డారు పరోపకారానికి వైరాలు, భేదాలు అన్నీ సమసి ఎక్కడివక్కడ ఎగిరిపోయినయ్,

మొత్తానికి వూరు సగంకాలిందింతో, వూళ్లోని వైరాలు పరస్పర భిన్నాభిప్రాయాలు, తృటిలో ఎగిరిపోయాయ్. తిరిగి పౌరుషం అభిమానం ప్రతివాడులోనూ మొలకెత్తింది, పైవూరి వాళ్లు వచ్చి మన వూరి వాండ్లకు సాయం చేస్తేనే గాని దిక్కులేకపోయింది. అరరే! అని అందరూ తలలు వంచుకున్నారు. దీన్ని గమనించేసరికి పైవూరి జట్టుకు యింకా వొళ్ళు పులకరించింది. దాన్తో వాళ్లు అడక్కుండానే ప్రతి బాధితుడికీ కావలసిన సాయమంతా చేసారు, పైపెచ్చు యింకా బాగా రొమ్ములు విరుచుకుని తిరుగుచున్నారు జట్టు జట్లుగా, ఇది భరించటానికి పిల్లేకుండా వుండి వూళ్లోని సమవయస్కులకి "సరే యీనాడు మనకు వాళ్ళుపకరిస్తే— ఏనాటికేనా మనం వాళ్ళకుపకరించే ఘడియ రాకపోతుందా! అప్పుడు అణాపైసల్తో చెల్లిస్తాం." దాన్తో సరిపోతుందనుకున్నారు. ఈ మధ్యలో బాధితుల పుణ్యం పుచ్చింది. అడక్కుండానే వాళ్ళకన్నా ముందర వీళ్లు. వీళ్ళకన్నా ముందర వాళ్ళు సహాయం చేస్తూవచ్చారు,

బాధితుల్లో కొంత ప్రశాంతత నెలకొన్నాక, జట్లన్నీ వచ్చినదారిపట్టినయ్ గర్వంగా అందరూ అటూ యిటూ తిరగటంలో, నీళ్లు మొయ్యటంలో నిప్పుల్లో దూకటంవలన అలిసిపోయి జోగుతున్నారు. ఇంతమందీ ఎక్కటానికి బండ్లెక్కడ వుండి చచ్చినయ్. ఈ మూరుగుంపు చీలిపోయి జట్టుజట్లుగా యింటిదారి పట్టింది, అవూరివాళ్ళకు ఆఖరికి వీళ్ళని పిలిచి సన్మాన సభ ఒకటి జరిపించాలని కూడా తొయ్యలేదు, సరిగదా ఒక్కరూ పిలిచిపోసీ యిక్కడే పడుకుని తెల్లారి మీ వూరు పోదురుగాని అని అనలేకపోయారు.

తిరిగి తిరిగి తెల్లవారగట్ల మూడుగంటలకు వీళ్లు యింటి తలుపులు తట్టేసరికి, యిల్లాళ్లు మూలుగుతూ ముక్కుతూ "ఆపోయినచోటే" పడివుండకుండా—యింత రాత్రప్పుడు ఏం పుట్టి మునిగిపోయిందనీ — "అని దీర్ఘాలు తీశారు, వాళ్లని నిద్ర పోనివ్వకుండా కడపటి కాలాన్ని తాము ఏవిధంగా అగ్నిదేముడి మీదకు దండు వెడలినది వివరిస్తూ గడపగా భళ్లుమని తెల్లవారింది,

సుబ్బారాయుడి షష్టి వచ్చింది. కొన్నాళ్ళకి అదనుకోసం కాచుకొనివున్న పైవూరివాళ్లు ఉత్సవాలకు యీ వూరిజట్టుల్ని రమ్మని కబురంపించారు. దాన్తో కుర్రవాళ్ళల్లో ఉషారు పుట్టింది మళ్ళీ బయల్దేరండి తీర్థానికి అంటే బయల్దేరండన్నారు. ఇళ్ళలోని ఆడవాళ్ళు మేం కూడా వస్తామన్నారు. అసలు వాళ్ళమాట వీళ్ళకు వినిపించి ఏడుస్తేగా, అందులో క్రొత్తగా కాపురానికి వచ్చిన వాళ్ళు బయటికి రాలేదు. తతిమ్మా పిల్లల తల్లులంతాషష్టి ఉత్సవాలకి బండ్లమీద పైవూరుకి తరలెళ్ళారు ఈ కుర్రవాళ్ళకిది నచ్చదు. మీ దుంపతెగా మీరెందుకు

మాకు, మాయిష్ట వచ్చినట్టు మేం తిరక్కుండా అని విసుక్కున్నారు. విసుక్కున్నా మేం వస్తామంటే మీరిట్లాగే అంటారు. అనుకుంటే అనుకోండి కాని మేం మాత్రం రావటం మానం అని బయలుదేరారు స్త్రీ జనం. ఈ ఆడవాళ్ళకు తెలియకుండా కుఱ్ఱవాళ్లు యింకో చిత్రమైన పని చేసారు, వీళ్ళ బళ్ళన్నీ బయలుదేరిన తరువాత ఇంకో బండిని వీట్లతో జతకలిపారు. ఈ క్రొత్త బండి సంగతి అందరికీ తెలియదు దీన్ని పసిబట్టినవాళ్లు దీంట్లో ఏముందో అని తహ తహలాడారు. కుర్రకారు ఉషారంతా బండిచుట్టూ వుంది. దాంట్లో ఏముందో వీళ్ళకు తెలుసు ముందు బండ్లలోని ఆడవాళ్ళకు తప్ప, అందులో కొందరు అమాకిలాగటానికి ప్రయత్నించి అడిగిచూశారు "ఆ క్రొత్తబండీలో ఎవరున్నా"రని ముసిముసిగా నవ్వుతూ, 'అబ్బే ఏమీలేదు, అది పట్టిబండి పైవూరివాళ్లు కావాలన్నారు అంతే' అన్నారు యీ సజ్జు. అబ్బో! ఆడవాళ్లలో అనుమానం బయలుదేరింది. "ఐతే యిక్కడ మాకు యిరుగ్గావుంది, నలుగుర్ని దాంట్లోకి ఎక్కించరాదా?" అని ఎదురు ప్రశ్న వేశారు. "అట్లా వల్లకాదు. దాంట్లో మొగవాళ్ళు ఎక్కుతున్నారు. ఛీ? మీరు త్రోసుకుంటూ మాతో కూచుంటారా, నడవలేక మేం అప్పుడప్పుడు ఎక్కుతూ వుంటే" అని తప్పించుకున్నారు. ఈ తప్పించుకోవడంలో మొగవాళ్లు కనబరిచే వెకిలి నవ్వుల్నిసట్టి చూస్తే అందులో ఏదో గోప్యంగా దాచబడిన వస్తువువుందని తెల్లమవుతోంది. అంతప్రతి పదార్థంగా వున్న అది ఏమిటా అని ఆడంగుల్లో ఊహలు చెలరేగినయ్. అనుమానాల్లో అటూ ఇటూ గుంజాయిస్తున్నారు. బండికి ముసుక్కూడా వేసారు. దాన్తో ఆడవాళ్ళలో తీవ్రమైన వివాదం మొలకెత్తింది, బండి రెండు మూర్లు ఆపించి దానికనీ దీనికనీ ఆడవాళ్లు దిగటం మొదలెట్టారు. ఈ మధ్యలో బండివాడు వెనుక నున్నదాన్ని తప్పించి ముందుకు త్రోలాడు, దాన్తో యీ జట్టు మళ్ళా ఒక్క పిట్టన్నా మిగలకుండా ముందుకు పోయారు. ఆడవాళ్ళకు ఆశ్చర్యంవేసింది. తమతో గొనిపోబడుతూన్న ప్రతిపదార్థమైన యీ వస్తువు ఏమిటా అని. తమతో ఎందుకు చెప్పకూడదు? ఈ మొగవాళ్ళలో యిప్పుడు కనబరుస్తున్న కట్టుని చూచేసరికి ఆడవాళ్ళకు ఎవళ్ళ వాళ్ళమీదవాళ్ళకే అలక ప్రారంభమయింది. కనీసం తమ భర్తలన్నా తమ్ముళ్ళ పిలిచి "ఫలానిది వెంటబెట్టుకు పోతున్నాం. యిదీ విషయం" అని ఎందుకు చెప్పకూడదు? ఉహూ! వాళ్ళు అట్లా చెప్పరు, తతిమ్మా గుంపు ఎంతో, యీ కట్టుబాటు మూలంగా వీళ్లూ అంతే. గనుక వీళ్ళలో మొలకెత్తిన అలక విజృంభించసాగింది. ఎవరినైనా మధ్యలోవచ్చి "మీకు మంచినీళ్ళు కావాలా? తినడానికేమయినా తెచ్చేదా - అంటే మూతి విరించుకుని" మాకేం అక్కరలేదు, అని ముక్త కంఠంతో బలికారు, మొగవాళ్ళు నవ్వుకున్నారు - "అరి మీదుంపతెగా, మీరంతట మీరే బయల్దేరివస్తిరి. మేమే మన్నా బొట్టు కాటుక పెట్టి పిలిచామా? ఎందుకు మీకు ఎవరిమీద యీ గోపాలు తాపాలు" అన్నారు. అసలు వీళ్ళకీ అలక ఎందువలనో వాళ్ళకూ తెలుసు.

ఇది యిలావుండగా - దూరాన్నుంచి వీళ్ళ బండ్లు చూడగానే పైవూరి వాళ్ళకు ఉత్సాహం రెట్టింతలయింది. ఆడవాళ్ళు కూడా వస్తున్నారని తెలిసేసరికి వూరి పెద్దలంత ఎదురు వెళ్లారు. ఇక్కడ యీ వూళ్ళోని కుఱ్ఱవాళ్ళు అక్కడక్కడ యింకా గుంజలుపాతి పాకలు, పందిళ్లు పూర్తి చేస్తున్నారు. ఇంతలో ఒక విషయం పొక్కింది - 'ఊళ్లోకి క్రొత్తసాని వచ్చిందని' అవన్నీ వదిలేసి ఎవరికి వారు త్రోసుకుని వీళ్ళ బడ్ల వద్దకు వచ్చి మూగారు. పై వూరి జట్టంటే యింతకుముందే వాళ్లు యిళ్ళు కాలినప్పుడు వచ్చి చేసిన ఘనకార్యం వలన యిక్కడ మంచి గురి ఏర్పడింది, అది అట్లా వుంచి యిప్పుడు క్రొత్తగా కనబడుతూన్న




సామాన్యుని కుక్క జమీందారు గారి సీమ కుక్కని చూచి మొరిగింది.

"నీ బతుకుక్కతోగు ఆ పిచ్చికుక్క. కూడా నా" అన్నాడు జమీందారు.

'నీకే పిచ్చికుక్క' అని ఎత్తిపొడిచాడు సామాన్యుడు.

"ఆ నాకుక్క నంటి యాటంటావా" అని కన్నెర్ర జేశాడు,

ఇద్దరూ కలియబడి కూలబడ్డారు.

కుక్కలు ఆశ్చర్యగ్రస్తలైనాయి.

విషయం "క్రొత్త సానిని తీసుకు రావటం" ఫలానా బండిలో అది ఉందనేసరికి బెల్లంచుట్టూ ఈగల్లా ముసిరారు జనం. "అది పాడుతుందా?" అని ఒకడు "గొంతు ఉందా" అని మరొకడు - "ఎన్నేళ్లుంటాయ్యి" అని మరొకడు "ఎవరివంపకం" అని వేరొకడు "ఏదీ దిగమనండిరా! చూద్దాం." అని యింకొకడు ఇలా అనేసరికే తొందర పడిపోతున్నారు వీళ్ళ తొందర ఎక్కువవుతున్న కొద్దీ, వీళ్ళ ఆరాటం మిన్నుముట్టుతూన్న కొద్దీ పైవూరి జట్టు రొమ్ములు విరుచుకుని ముహారీపిగా నడుస్తున్నారు. ఆ వూరివాళ్లు వీళ్ళని ఆ ప్రశ్న యీ ప్రశ్న వేసి తెలుసుకున్నారు క్రొత్తసాని ఉత్సవాల్లో నృత్యం చేస్తుందని పాడుతుందని. ఇంకేం ఆ వూరు వచ్చి యీవూరుమీద పడేసరికి గూను కొండి సుబ్బారాయుడి షష్టి ఎట్లా జరుగుతుందో యీమాగు [illegible]

[illegible]రెత్తిన బండ్లలోని ఆడవాళ్లకు అసలు విషయం యిప్పటికి బోధపడింది. వీళ్ళకూ వింతగా 'క్రొత్త సాని' మాట వినిపించింది. కాని ఎందు వలననో మగవాళ్ళతో యీ విషయం వీళ్లు చెప్పలేకుం. చెప్పకపోయినా నలుగురిలో పొక్కిన విషయం దాస్తే దాగుతుందా? తమలోతము ఆడ వాళ్లు క్రొత్తసానిని చూస్తారట అని తెల్సి [illegible] ఒకడన్నాడు ఎందుకిట్లా ఎందుకొనరదా? పూట నాగేస్తే నలుగురూ చూడవచ్చునుగదా దాన్ని' అని జట్టులో దాన్నెరిగిన పెద్దమనిషి అడిగి వచ్చాడు. 'ఉహూ' అది వల్ల కాదంటని నసిగాడు. దాన్తో కొందరి ముఖాలు వెలవెలబోయినయ్. మరొక యువకుని 'ఇక్కడ ముసుగే తియ్యనిది రేపక్కడ గజ్జెకడుతుందా? అని సంశయించాడు. ఈ జట్టులో పిడికెడు ఒక్కమాట 'క్రొత్త సానిచేత గజ్జె కట్టించాలని' తీర్మానించుకున్నారు. 'క్రొత్తసాని'ని అడిగితే అది నెమ్మదిగా తల వూపింది.

(ఇంకా వుంది)